ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ : 10-2-2026 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 2026-27 కేంద్ర బడ్జెట్ పై లోక్ సభ ఈరోజు చర్చ చేపట్టింది. రాజ్యసభలో చర్చ పునఃప్రారంభమైంది.

2. సైబర్ భద్రతకు దేశ భద్రతకు ఇప్పుడు ప్రత్యక్ష సంబంధం ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.

3. కృత్రిమ మేధ సేవలు అందించడంలో మన దేశాన్ని ప్రపంచ అగ్రగామిగా తీర్చిదిద్దడంలో యువత, అంకుర పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక పరిజ్ఞాన మంత్రి జితేంద్ర ప్రసాద చెప్పారు.

4. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ క్రికెట్ పోటీలో న్యూజిలాండ్ - యుఏఈని నెదర్లాండ్స్ - నామీబియాని ఓడించాయి. పాకిస్థాన్ యుఎస్ఏతో తలపడుతుంది.

--------------------------

**LS-UNION BUDGET**

కేంద్ర బడ్జెట్ 2026–27పై లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఈ చర్చను ప్రారంభించారు. ప్రభుత్వ ఖర్చులు తగ్గాయని, పన్నుల ద్వారా వచ్చే ఆదాయం పెరగలేదని పేర్కొంటూ ఆయన బడ్జెట్‌ను విమర్శించారు. కార్పొరేట్ల కంటే వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులపై పన్ను భారం ఎక్కువగా పడుతోందని ఆయన ఆరోపించారు. బీజేపీకి చెందిన అపరాజిత సారంగి మాట్లాడుతూ, ఈ బడ్జెట్ ప్రభుత్వం నిబద్ధత, దృఢ నమ్మకం

స్థిరత్వాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. పలు దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నందుకు ప్రభుత్వాన్ని ఆమె ప్రశంసిస్తూ, మారుతున్న ప్రపంచ వ్యవస్థలో భారత్ చాకచక్యంగా ముందుకు సాగగల సామర్థ్యాన్ని చూపిందన్నారు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన అఖిలేష్ యాదవ్ ఈ బడ్జెట్‌కు దిశ లేదని వ్యాఖ్యానించారు. ఇది సామాజిక ఆర్థిక అసమానతలకు న్యాయం చేయడంలేదన్నారు. నిరుద్యోగ సమస్యను కూడా ఆయన ప్రస్తావించారు. పేదలైనా ధనికులైనా అందరికీ సమానత్వ హక్కు లభించినప్పుడే వికసిత్ భారత్ కల నెరవేరుతుందన్నారు. టీఎంసీకి చెందిన అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌కు ఇంకా లక్ష తొంభై వేల కోట్ల రూపాయల బకాయిలు ఇవ్వాల్సి ఉందన్నారు. రాష్ట్రాల మధ్య సమానత్వం ఉంటుందని రాజ్యాంగం హామీ ఇస్తోందని, కేంద్రం పక్షపాత ధోరణి పాటిస్తోందని ఆయన ఆరోపించారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తాము లేదా తమ మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు నిధులు ఇచ్చి, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై వివక్ష చూపుతోందని కూడా ఆయన విమర్శించారు.

**NSD**

**--------------------------**

**REV RS-UNION BUDGET**

రాజ్యసభలో ఈరోజు బడ్జెట్‌పై చర్చ తిరిగి ప్రారంభమైంది. చర్చలో పాల్గొన్న శివసేన ఎంపీ మిలింద్ దియోరా మాట్లాడుతూ, రాజకీయంగా ఆర్థికంగా అల్లకల్లోలంగా ఉన్న ఈ సమయంలో మాక్రో ఆర్థిక వృద్ధి, స్థిరత్వానికి అరుదైన దీవిలా భారత్ నిలిచిందన్నారు. డీఎంకేకు చెందిన కనిమొళి ఎన్‌వీఎన్ సోము బడ్జెట్ పేదల సంక్షేమంపై కేంద్రీకృతం కాలేదని, దేశ ఆర్థిక వాస్తవాలకు దూరంగా ఉందని ఆరోపించారు. బీజేపీకి చెందిన సురేంద్ర సింగ్ నగర్ మాట్లాడుతూ, ఆర్థిక వృద్ధి రేటు పెంపు ప్రజల అంచనాల నెరవేర్పునకు ఈ బడ్జెట్ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అన్ని పథకాల లాభాలు ప్రజలకు చేరేలా ఇది భరోసా ఇస్తుందన్నారు. కాంగ్రెస్ ఎంపీ నీరజ్ డాంగీ మాట్లాడుతూ, రైతులు, కార్మికులు, యువత, మధ్యతరగతి ఆశలను ఈ బడ్జెట్ నెరవేర్చలేదని ఆరోపించారు. టీఎంసీకి చెందిన సుఖేందు శేఖర్ రే మాట్లాడుతూ, బీమా

రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐకి అనుమతించడం జాతీయ బీమా సంస్థల వ్యాపారానికి ముప్పుగా మారుతుందన్నారు.

**NSD**

-------------------------

**SHAH- CYBER**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా న్యూఢిల్లీలో సైబర్ ఆధారిత మోసాలను ఎదుర్కోనడం వాటి వ్యవస్థను నిర్వీర్యం చేయడం అనే అంశాలపై జాతీయ సదస్సును ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సైబర్ భద్రత ఇప్పుడు దేశ భద్రతతో ముడిపడి ఉందన్నారు. దేశంలో సైబర్ నేరాలను నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు ప్రారంభించిందన్నారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C) సైబర్ నేరాలపై పోరాటంలో కీలక వేదికగా మారిందన్నారు. దేశ ప్రజల్లో సైబర్ భద్రతపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు.

**Byte- Amit Shah**

ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ దాని రిపోర్టింగ్ పోర్టల్ వినియోగాన్ని ప్రస్తావిస్తూ, 2025 నవంబర్ 30 నాటికి 82 లక్షల సైబర్ నేర ఫిర్యాదులు నమోదయ్యాయని, వాటిలో 1 లక్ష 84 వేల ఫిర్యాదులు ఎఫ్ఐఆర్‌లుగా మారాయని, అనేక ఫిర్యాదులు పరిష్కరించారని తెలిపారు. సైబర్ నేరాలు, సైబర్ మోసాల సంక్షోభం నుంచి దేశాన్ని కాపాడటం అన్ని ప్రభుత్వ శాఖల బాధ్యత అని ఆయన అన్నారు. ప్రస్తుతం బ్యాంకులు, ఫిన్‌టెక్, ఎన్‌బీఎఫ్‌సీలు, ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు సహా 795 సంస్థలు I4Cతో అనుసంధానమై ఉన్నాయని తెలిపారు. సీబీఐ కొత్త సైబర్ క్రైమ్ శాఖను ప్రారంభించి, హోంమంత్రిత్వ శాఖకు చెందిన I4C యొక్క స్టేట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (S4C) డ్యాష్‌బోర్డ్‌ను కూడా ఆవిష్కరించారు. భారత్‌లో సైబర్ ఆధారిత మోసాల పరిమాణం, ధోరణులు మారుతున్న స్వభావంపై సమిష్టి అవగాహన ఏర్పరచుకోవడమే రెండు రోజుల ఈ సదస్సు లక్ష్యం . ఈ సదస్సును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) హోంమంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C)తో కలిసి నిర్వహించింది.

**NSD**

---------------------------

**JITIN-INDIA AI**

ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్ వద్ద ఇండియా ఏఐ షోకేస్ బస్సును ఈరోజు ప్రారంభించారు. మీడియాతో మాట్లాడుతూ, ఈ నెల 16 నుంచి న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న చారిత్రక ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌కు ఇది సన్నాహక చర్యలలో భాగమన్నారు. ఏఐపై అవగాహన పెంచడం, యువతకు దాని వినియోగం లాభాలపై విద్య అందించడం ద్వారా డిజిటల్ వ్యత్యాసాలను తగ్గించడమే ఈ బస్సు లక్ష్యమన్నారు. దేశ యువత, స్టార్టప్‌లు, పరిశోధకులు, ఆవిష్కర్తలు ఏఐ రంగంలో భారత్‌ను ప్రపంచ సేవల ప్రదాతగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తారని, దీని వల్ల ఉద్యోగాల కల్పనతో పాటు, ఉత్పాదకత ఆదాయం పెరుగుతాయని ఆయన తెలిపారు.

**NSD**

---------------------------

**MACRON VISIT**

ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రోన్ ఈ నెల 17 నుంచి మూడు రోజుల అధికారిక పర్యటన కోసం భారత్‌కు రానున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతుంది. ఈ నెల 19న న్యూఢిల్లీలో జరిగే ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటన సందర్భంగా హొరైజన్ 2047 రోడ్‌మ్యాప్‌లో పేర్కొన్న విధంగా ద్వైపాక్షిక సహకారాన్ని విస్తృత రంగాల్లో బలోపేతం చేసే అంశాలపై ఇరువురు నేతలు చర్చిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇండో–పసిఫిక్ సహకారం సహా పరస్పర ఆసక్తి గల ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై కూడా చర్చలు జరుగుతాయి. ముంబైలో ఇరు నేతలు కలిసి భారత్–ఫ్రాన్స్ ఇయర్ ఆఫ్ ఇన్నోవేషన్‌ను ప్రారంభిస్తారు.

**NSD**

---------------------------

**CHOUHAN–NAIDU MEET**

కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ న్యూఢిల్లీలో ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడును కలిశారు. భేటీ అనంతరం మీడియాతో మాట్లాడుతూ, దేశ

వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ దాదాపు 10 శాతం వాటా కలిగి ఉందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రోడ్‌మ్యాప్‌ను బలోపేతం చేయడానికి పలు పథకాలు కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఒక బృందాన్ని ఏర్పాటు చేసిందన్నారు. యూనియన్ బడ్జెట్ 2026–27లో ప్రకటించిన పథకాలను అమలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు.

**BYTE- SHIVRAJ SINGH**

**NSD**

**-------------------------**

**COMMUNICATION – DOP–MoU**

ఇండియా పోస్టు విస్తృత తపాలా నెట్‌వర్క్ ద్వారా మ్యూచువల్ ఫండ్ ఉత్పత్తుల పంపిణీకి దోహదం చేసే ఒక అవగాహనా ఒప్పందంపై ఈ రోజు న్యూఢిల్లీలో సంతకాలు జరిగాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ (DoP) నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (NSE) మధ్య ఈ అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం కింద పోస్టల్ శాఖకు చెందిన ఎంపికైన ఉద్యోగులను గుర్తించి, శిక్షణ ఇచ్చి, సర్టిఫైడ్ మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లుగా నియమిస్తారు.

**NSD**

**-------------------------**

**REV. EVE. ICC T20 WORLD CUP**

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్‌లో చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన గ్రూప్ డీ మ్యాచ్‌లో న్యూజిలాండ్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌ను 10 వికెట్ల తేడాతో ఓడించింది.

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన గ్రూప్ ఏ మ్యాచ్‌లో నెదర్లాండ్స్ నమీబియాను 7 వికెట్ల తేడాతో ఓడించింది. ఈరోజు మూడో మ్యాచ్‌లో పాకిస్తాన్ సాయంత్రం 7 గంటలకు కొలంబోలోని సింహళీస్ స్పోర్ట్స్ క్లబ్‌లో అమెరికాతో తలపడుతోంది.

**NSD**

**-------------------------**

**GAURAV::HC EPP**

**10.02.2026**

**REV RS-UNION BUDGET**

The Rajya Sabha today resumed the discussion on the Union Budget 2026-27. Participating in the discussion today, Shiv Sena MP Milind Deora said, during this very politically and economically tumultuous time, India stands alone as a rare island of macroeconomic growth and stability.

Kanimozhi NVN Somu of DMK alleged that the budget is not centred on welfare of the poor. She also alleged that it is detached from the country's economic realities.

Surendra Singh Nagar of BJP said, the Budget prioritises on increasing economic growth rate and fulfilling people's expectations. He said, it also ensures that benefits of all schemes reach the people.

Neeraj Dangi of Congress alleged that this budget has not fulfilled the expectations of farmers, labourers, youth and middle class.

Sukhendu Sekhar Ray of TMC said, the budget has allowed for 100 per cent FDI in the insurance sector which endangers the business of nationalised insurance companies. He said it is a matter of concern that the total government loan including external debt is estimated at over 200 lakh crore rupees.

**<><>ANUPAM/ANAND/ MAIL/ 1758 HRS**

**GAURAV EP-I**

**10.02.2026**

**SHAH- CYBER**

Home Minister Amit Shah today inaugurated the National Conference on Tackling Cyber-Enabled Frauds and Dismantling the Ecosystem in New Delhi. Addressing the occasion, Mr Shah said, Cyber security is now linked to the Safety of the country. He said, Government has started many initiatives to eliminate Cyber crime in the country. He said, Indian Cyber Crime Coordination Centre-I4C, has become an important platform against cyber crime. Mr Shah stressed on the need to spread more awareness about cyber security among countrymen.

**Byte- Amit Shah**

**Highlighting the usage of Indian Cyber Crime Coordination Centre and its reporting portal in the country, Home Minister said, As of November 30, 2025, 82 lakh cybercrime complaints have**

**been filed, of which 1 lakh 84 thousand have been converted into FIRs, and numerous complaints have been resolved. He said, it is the responsibility of all government departments to save the nation from the crisis of Cyber crime and Cyber Fraud. He added that, as of now, 795 institutions, including banks, Fintech, NBFCs, and e-commerce platforms have been established and are associated with I4C.**

**<><>AMAN/1755 HRS**

**GAURAV EP-I**

**10-02-2026**

**CHOUHAN- NAIDU MEET**

Union Agriculture Minister Shivraj Singh Chouhan today met with Andhra Pradesh Chief Minister N Chandrababu Naidu in New Delhi. Talking to the media after the meeting Mr Chouhan said that Andhra Pradesh contributes nearly 10 percent to India’s agriculture. He informed that the central government has constituted a team to strengthen the agricultural roadmap in the state through several schemes and initiatives. Mr Chouhan also noted that Andhra Pradesh is working rapidly to implement several schemes announced in the Union Budget 2026-27.

**BYTE- SHIVRAJ SINGH**

**https://x.com/ANI/status/2021178606635057189?s=20**

Speaking to the media, Andhra Pradesh Chief Minister N Chandrababu Naidu said that the state will emerge as a leader in the agriculture department. He said that Andhra Pradesh is strong in micro-irrigation and natural farming. Mr Naidu highlighted that at present, 20 lakh farmers are practicing natural farming, covering 20 lakh acres of land, and the state aims to expand this to 50 lakh farmers across 50 lakh acres of land in the coming years.

**BYTE- CHANDRABABU NAIDU**

**https://x.com/ANI/status/2021178177369014333?s=20**

**<><>SAUMYA/PRIYA/1738 HRS**

**GAURAV EP-I**

**10.02.2026**

**MACRON VISIT**

At the invitation of Prime Minister Narendra Modi, French President Emmanuel Macron will pay a three-day official visit to India, commencing the 17th of this month. President Macron will participate in the AI Impact Summit in New Delhi on 19th of this month. Ministry of External Affairs said that during the visit, both leaders will hold discussions on strengthening bilateral cooperation across a wide spectrum of areas as enshrined in the Horizon 2047 Roadmap.

The leaders will discuss regional and global issues of mutual interest, including cooperation in the Indo-Pacific. The two leaders will also be in Mumbai to jointly inaugurate the India-France Year of Innovation, which will be celebrated throughout 2026 in both countries. This visit follows Prime Minister Modi's visit to France in February last year. It reflects the mutual trust and depth of the India-France Strategic Partnership and shared commitment of the two countries to deepen it further.

**<><>PRIYA/1736 HRS**

**GAURAV::HC** **EPP**

**10.02.2026**

**LS-UNION BUDGET**

The Lok Sabha has taken up discussion on the Union Budget 2026-27. Congress MP Shashi Tharoor has initiated the discussion. He criticised the Budget saying that government spending has reduced and tax receipts have remained flat. Mr Tharoor alleged that this Budget has more shift on tax burden on individual payers rather than corporates.

Aparajita Sarangi of BJP said, the Budget reflects commitment, conviction and consistency of the Government. She lauded the Government for signing free trade agreements with several nations saying that India has shown its ability to cleverly navigate in a different changing world order.

Akhilesh Yadav of Samajwadi Party termed the Budget as directionless. He said, it does not do any justice for social or economic disparity. He also raised the issue of unemployment. He said, the dream of viksit Bharat can be fulfilled when everyone, be it poor or rich, gets the right to equality.

Abhishek Banrejee of TMC said, West Bengal is yet to be given its dues of one lakh 90 thousand crore rupees. He said the Constitution promises equality among states and alleged that the Centre is practising preference. He also alleged that the BJP led NDA Government is giving

funds to those states where it or its allies are in power and discriminating against opposition ruled states.

**<><>ANUPAM/ANAND/BHUPENDRA/MAIL/ 1622 HRS**

**GAURAV** **EP-I**
**10.02.2024**

**JITIN-INDIA AI**

Minister of State for Electronics and Information Technology Jitin Prasada today flagged off the IndiaAi showcase bus at Kartavya Path in New Delhi. Talking to media, Mr Prasada said that this launch is part of preparations for the historic India AI Impact Summit which will be held from 16th of this month at Bharat Mandapam ,New Delhi. The Minister noted that this showcase bus aims to bridge the digital divide by spreading awareness about AI and educating youth on its uses and benefits. Mr Prasad also stressed that the country's youth, start-ups, researchers and innovators will play a key role in making India a global service provider for AI that will boost jobs, productivity and income across various sectors.

**BYTE- JITIN PRASADA (IN GNR MAIL)**

**SHIVANG/AMAN/1817 HRS**

**GAURAV** **EP-I**
**10.02.2026**
**COMMUNICATION - DOP-MoU**

The Department of Posts (DoP) signed a Memorandum of Understanding (MoU) with National Stock Exchange of India Limited (NSE) to enable the distribution of mutual fund products through India Post's extensive postal network in New Delhi today. Under this MoU, selected employees of the Department of Posts will be identified, trained, and onboarded as certified mutual fund distributors. These officials will be enabled to offer mutual fund products and related investor services through NSE's mutual fund platform, subject to mandatory certifications and regulatory compliance, including NISM certification and EUIN registration. The Ministry of Communications said that this strategic

partnership is aligned with the government's vision of deepening financial inclusion by combining the trust, accessibility, and wide outreach of India Post with NSE's market infrastructure and technological expertise.

**<><>AMAN/SAMARTH/1629 HRS**

**GOURAV:: RZ EP-II**
**10.02.2026**
**REV. EVE. ICC T20 WORLD CUP**

In the ICC Men's T20 World Cup, New Zealand defeated United Arab Emirates (UAE) by 10 wickets in the Group D clash at MA Chidambaram Stadium in Chennai. while chasing New Zealnd comfortably reached the target of 174 runs in 15.2 overs. Opting to bat, UAE scored 173 runs for the loss of six wickets in stipulated 20 overs.

In another match, Netherlands defeated Namibia by 7 wickets wickets in the Group A clash at the Arun Jaitley Stadium in Delhi, this afternoon. Netherlands managed to chase the target of 157 runs in the 18th over with the help of Bas de Leede's unbeaten innings of 72 runs. Earlier, after being invited to bat first, Namibia scored 156 for 8 in stipulated 20 overs. Jan Nicol Loftie-Eaton scored highest 42 runs. For Netherlands, Logan van Beek and Bas de Leede each picked up 2 wickets.

In the third match of the day, Pakistan will face United States of America at the Sinhalese Sports Club in Colombo from 7 PM.

**RUPESH/NET/ 1808 HRS**